జగిత్యాలరూరల్: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత

జగిత్యాలటౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

మల్యాల: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాలటౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు, తదితరులు

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు

జగిత్యాల టౌన్/జగిత్యాల రూరల్/మల్లాపూర్/ధర్మపురి/ పెగడపల్లి/ సారంగాపూర్/ మేడిపల్లి/ కోరుట్ల/ కోరుట్ల రూరల్/ ఇబ్రహీంపట్నం/ మారుతీనగర్/ రాయికల్/ మెట్‌పల్లి రూరల్/కొడిమ్యాల/మల్యాల, సెప్టెంబర్ 27: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు, చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాల పట్టణంలోని అంగడిబజార్‌లో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శ్రీలం ప్రియాంక-ప్రవీణ్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్, ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, నాయకులు తుమ్మ గంగాధర్, సదానందం, సన్నిత్ రావు, ముత్తు, వెంకటేశ్వర్ రావు, దయాల మల్లారెడ్డి, వొల్లం గంగాధర్, మానాల నిరంజన్, కిశోర్, రాజలింగం, రిజ్వాన్, ఎత్తమద్, ప్రతాప్, తిరుపతి, వేణు, గంగాధర్, మోహన్, పద్మశాలీ సంఘం సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ రాంబాబు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ అశోక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, సాయి మధుకర్, సురేందర్, శ్రీనివాస్, అరవింద్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఆర్డీవో మధుసూదన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు తఫేజుల్ హుస్సేన్, కుమారస్వామి, అచ్యుతరెడ్డి, చరణ్, మూర్తి, గౌస్, షరీఫ్, అర్చన, సిబ్బంది పాల్గొన్నారు. అంగడిబజార్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులను హరి అశోక్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాశ్‌రావు, పీసీ హన్మంత్‌రెడ్డి, విఠల్, యాకూబ్, దేవేందర్‌రావు, రామానందం, సత్యంరావు, హరిప్రసాద్ యాదవ్, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు లింగారెడ్డి, రాజిరెడ్డి, లింగన్న, కారోబర్ శ్రావన్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లాపూర్‌లోని ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మపురిలో పట్టణంలో బాపూజీ చిత్రపటానికి పద్మశాలీ సేవా సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు నక్క రాజేందర్, ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, నాయకులు వేములు శంకర్, వేముల ప్రభాకర్, వేముల రాజన్న, వెలగందుల రవి, రమేశ్, చంద్రశేఖర్, బోగ అనిల్, వెలగందుల ప్రణీత్ పాల్గొన్నారు. పెగడపల్లిలోని తహసీల్, మండల పరిషత్ కార్యాలయాల్లో బాపూజీ చిత్రపటానికి అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డీటీ రాజశేఖర్, ఎంపీవో మహేందర్, ఆర్‌ఐలు శ్రీనివాస్, జమున, సీనియర్ అసిస్టెంట్లు ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్ తనూజ పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు వాసం శ్రీనివాస్, రమేశ్, సిందం శ్రీనివాస్, నరేశ్, శంకర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రాల్లో నిర్వహించిన వేడుకల్లో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్ రావు, మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి సురేంద్రకుమార్, ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ వసంత, సూపరింటెండెంట్ అబ్దుల్ ఖయ్యూం, సిబ్బంది మోహన్, శభానాబేగం, అర్చన, రాజు, సుమలత, మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం ఐలాపూర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ఆయా గ్రామాల్లో పద్మశాలీ సేవా సంఘాల అధ్యక్షులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు నగునూరి గంగాధర్‌గౌడ్, పుల్లూరి వెంకటేశ్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, చాట్ల రాజారాం, తాటికొండ విష్ణు, సత్యనారాయణగౌడ్, శశిధర్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలోని మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మండల పరిషత్, తహసీల్ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలీ సేవా సంఘం, యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, తహసీల్, ఎంపీడీవో కార్యాలయాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, సంఘం అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం, సామల్ల సతీశ్, తహసీల్దార్ ఖయ్యూమ్, ఎంపీడీవో చిరంజీవి, నాయబ్ తహసీల్దార్ గణేశ్, సీనియర్ సహాయకుడు రమేశ్, ఆర్‌ఐలు దేవదాస్, పద్మయ్య, నాయకులు మామిడాల లక్ష్మీనారాయణ, మ్యాకల కాంతారావు, ఆడెపు రాజీవ్, రమేశ్, కడకుంట్ల జగదీశ్వర్, చంద్రతేజ, రాజు, అశోక్, గోపాల్, చంద్రశేఖర్, మారుతి, రఘు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, అంగడిబజార్‌లో పద్మశాలీ సేవా సంఘం సభ్యులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి తిరుపతి, పద్మశాలీ సంఘం నాయకులు అంకం రాజేశం, సత్యనారాయణ, రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం ఆత్మనగర్, వెల్లుల్ల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బాపూజీ చిత్రపటానికి కార్యదర్శులు నారాయణ, నజీమొద్దీన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్యాలలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పద్మశాలీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 27: మెట్‌పల్లి పాత బస్టాండ్‌లోని బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, స్థానిక మార్కండేయ ఆలయ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, పోపా సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలీ సంఘ సభ్యులు ద్విచక్రవాహన ర్యాలీ చేపట్టి, పాతబస్టాండ్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, పద్మశాలీ సమాజ్ బహ్రెయిన్ గౌరవాధ్యక్షుడు అల్లె గంగాధర్ ఆధ్వర్యంలో బహ్రెయిన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కమిషనర్ మోహన్, పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు సంకు ఆనంద్, భీమనాతి సత్యనారాయణ, నాగరాజు, గౌతమ్, భాస్కర్, పోపా సభ్యులు, పద్మశాలీ సమాజ్ బహ్రెయిన్ సభ్యులు వేముల కృష్ణ, సుదర్శన్, సుధాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ, మధుకర్, శంకర్, వంశీ, నరేశ్, రాజేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 27: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అంగడిబజార్‌లో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి విప్‌తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ పోరాట యోధుడు, మూడు తరాల ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, శంకర్, పద్మశాలీ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి సర్కారు కృషి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 27: మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమన్‌పెల్లి గ్రామంలో మహిళా సంఘ సభ్యురాలు మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఐకాన్ బ్యూటీ పార్లర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, యూబీఐ వారు ఈ యూనిట్ కోసం రుణం ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు టీవీ సత్యం, టీవీ సూర్యం, బాల ముకుందం, కూతురు రాజేశ్, రమణ, శ్రీనివాస్ రావు, సత్తన్న, రవి, మహేశ్, సత్తక్క, లీడ్ బ్యాంక్, యూబీఐ మేనేజర్లు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 27: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించి, పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల/ధర్మపురి/మారుతీనగర్, సెప్టెంబర్ 27: పట్టణంలోని మద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్‌పై మున్సిపల్ అధికారులు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ గోనెల మహేశ్, రమేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణతో పాటు కోనేరు వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, కౌన్సిలర్లు సుధాకర్, సంతోషి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, పర్యావరణ ఇంజినీర్ మహేశ్ పాల్గొన్నారు. అలాగే, మెట్‌పల్లి పట్టణ శివారులో మున్సిపల్ కమిషనర్ మోహన్, సిబ్బంది మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ఎస్ఈ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఈఈ మారు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కోనాపూర్‌లో పొలంబాటపై అవగాహన

సారంగాపూర్, సెప్టెంబర్ 27: రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ సాలియా నాయక్ పేర్కొన్నారు. కోనాపూర్ గ్రామ శివారులో శుక్రవారం ఆయన పొలంబాటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాలియా నాయక్ మాట్లాడుతూ, రైతులు పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న పోల్స్, వేలాడుతున్న తీగలు, ఇతర విద్యుత్ సమస్యలపై అధికారులకు సమాచారం ఇస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. టెక్నికల్ డీఈ గంగారాం, జగిత్యాల రూరల్ ఏడీఈ హరీశ్, ఏఈ సతీశ్, లైన్‌మెన్ తిరుపతి పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుక కల్యాణలక్ష్మి

మల్యాల, సెప్టెంబర్ 27: ఆడబిడ్డల పెండ్లికి ప్రభుత్వ కానుకగా కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ఆయన మండల నాయకులతో కలిసి 75 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ముత్యాల రాంలింగారెడ్డి, నేరెళ్ల సతీశ్‌రెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, సంత ప్రకాశ్‌రెడ్డి, ప్రతాప్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల నర్సింహారెడ్డి, దొంగ ఆనందరెడ్డి, నర్సింహారెడ్డి, భూమయ్య, నల్ల తిరుపతిరెడ్డి, మిలటరీ శ్రీనివాస్, హరినాథ్, నక్క అనిల్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధుడి మృతి

ధర్మపురి, సెప్టెంబర్ 27: బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన సుంకి గంగారాం(60) శుక్రవారం ప్రమాదశాత్తు గ్రామ శివారులోని చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గంగారాం భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రాయికల్ ఎస్ఐ సస్పెన్షన్, కోరుట్ల ఎస్ఐ వీఆర్‌కు

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 27: రాయికల్ ఎస్ఐ అశోక్‌ను సస్పెండ్ చేస్తూ, కోరుట్ల ఎస్ఐ శ్వేతను వీర్‌కు అటాచ్డ్ చేస్తూ ఐజీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇరువురిపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో చర్యలు తీసుకోవడం పోలీసు శాఖలో, ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

కొండగట్టు, ధర్మపురిలో కమలానంద భారతీస్వామి పూజలు

మల్యాల/ధర్మపురి, సెప్టెంబర్ 27: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంతో పాటు ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో శుక్రవారం కృష్ణా జిల్లా కేసరిపల్లిలోని భువనేశ్వరి పీఠం పీఠాధిపతి కమలానంద భారతీ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలకు చేరుకున్న ఆయనకు ఈవోలు రామకృష్ణారావు, సంకటాల శ్రీనివాస్, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. పూజలు చేసిన అనంతరం ఆలయాల ప్రాకార మండపాల్లో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

రైతులు రుణాలు సక్రమంగా చెల్లించాలి

కొడిమ్యాల, సెప్టెంబర్ 27: సహకార సంఘంలో రైతులు తీసుకున్న పంట రుణాలు సక్రమంగా చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు సురభి సాగర్‌రావు, శ్రీనివాస్, మాంకాళి గంగరాజు, గుగులోత్ శంకర్‌నాయక్, సీఈవో గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులను కళాశాలకు పంపించాలి

మల్లాపూర్, సెప్టెంబర్ 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి అధ్యాపకులు శుక్రవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. మండలంలోని వాల్గొండ, దారాజ్‌పల్లి, మల్లాపూర్, గొర్రెపల్లి గ్రామాల్లో కళాశాలకు సక్రమంగా రాని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి, నోటీసు అందజేశారు. అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు సంతోష్, రాజేందర్, మహేశ్, అరవింద్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలి

గొల్లపల్లి, సెప్టెంబర్ 27: వానకాలం సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ సిబ్బందికి సూచించారు. గొల్లపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో వైస్ చైర్మన్ రాజి రెడ్డి, గొల్లపల్లి మండల ప్రత్యేకాధికారి సాయిబాబా, మార్కెట్ కార్యదర్శి ఫయిజొద్దీన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 27: జగిత్యాల మండల పరిషత్ కార్యాలయంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లోని మంచినీటి సహాయకులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు రమేశ్, శేఖర్ రెడ్డి, ఎంపీడీవో రమాదేవి, ఎంపీవోలు రవిబాబు, మహ్మద్ సలీమ్, ఏఈ రాహుల్, రాజశేఖర్, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల హక్కులు, పోషణపై అవగాహన

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 26: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియం నుంచి పాత బస్టాండ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు వయోవృద్ధుల హక్కులు, పోషణపై అవగాహన వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు గంగరాజం, సీడీపీవో మమత, సీనియర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 27: కండ్లపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు శుక్రవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగసుధ, రూరల్ ఎంపీవో రవిబాబు, కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

LOST

★Potti Vinod, S/o. Yellaiah, H.No. 9-9, R/o Avunoor, Musthabad mandal, Rajanna Sircilla Dist. my passport No. P5890543 Lost by travelling any one found call me: 9391315002.
NTK-000

LOST

★Busa Ravi Narayana, S/o. Busa Narayana Rajaiah, H.No. 1-9-438/1, Ramnagar, Mandal & Town, Metpally, Dist. Jagityala my passport No. K6888521 passport cover Fell somewhere on the way, we request that those found can kindly Information, Cell: 90820 76823.
NTK-333487

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

పోలీసు బందోబస్తు మధ్య యువకుడి అంత్యక్రియలు

జగిత్యాల కలెక్టరేట్/కోరుట్ల, సెప్టెంబర్ 27: ఎస్ఐ చేయి చేసుకోవడంతోనే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువుల ఆరోపణలతో ఉద్రిక్త వాతావరణం నెలకోగా, పోలీసుల బందోబస్తు మధ్య మృతదేహానికి అంత్యక్రియలు జరిగాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణంలోని చింతకుంటవాడకు చెందిన బొల్లారం శివప్రసాద్‌కు పదిహేను సంవత్సరాల క్రితం కోరుట్లకు చెందిన కవితతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఆరు నెలలుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో కవిత పిల్లలను తీసుకొని 15 రోజుల క్రితం తల్లిగారి ఊరైన కోరుట్లకు వెళ్లింది. కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో భర్తపై కవిత ఫిర్యాదు చేయగా, పోలీసులు భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కౌన్సిలింగ్ అనంతరం జగిత్యాలకు వచ్చిన శివప్రసాద్ ఇంట్లో ఎవరూలేని సమయంలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన చుట్టుపక్కల వారు, బంధువులు వెంటనే జగిత్యాల దవాఖానకు తరలించగా, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శివప్రసాద్ గురువారం రాత్రి మృతిచెందాడు. భార్య కాపురానికి రావడంలేదని, పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సి వచ్చిందనే మనస్తాపంతో తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నట్లు శివప్రసాద్ తల్లి నర్సమ్మ జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధీర్‌రావు తెలిపారు. కాగా, కోరుట్ల ఎస్ఐ శ్వేత కొట్టడంతోనే శివప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజులు గడిచినా ఆత్మహత్యా యత్నం చేసుకున్న వ్యక్తి నుంచి వాంగ్మూలం ఎందుకు తీసుకోలేదని బంధువులు ఆందోళన చేపట్టడంతో శివప్రసాద్ ఇంటి వద్ద ఉద్రిక్తవాతావరణం ఏర్పడింది. మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి జగిత్యాలకు తీసుకురాగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, శుక్రవారం కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ అశోక్‌కుమార్ యువకుడి ఆత్మహత్య ఘటనపై విచారణ జరిపినట్లు తెలిసింది.

ప్రపంచ పర్యాటక దినోత్సవం

కోరుట్ల, సెప్టెంబర్ 27: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ, యువ టూరిజం క్లబ్‌పై అవగాహన కల్పించారు. అంతకుముందు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ క్లబ్ కళాశాల కో-ఆర్డినేటర్ హుమైరా సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ సుఖప్రదదేవి ఉన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి అన్నదాతలు తరలిరావాలి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 4న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెట్‌పల్లి మండలం మేడిపల్లి, రాజేశ్వర్‌రావుపేట, సత్తక్కపల్లి, బండలింగాపూర్, జగ్గసాగర్, ఆత్మకూర్, కొండ్రికర్ల, మెట్లచిట్టాపూర్, కోనరావుపేట, చౌలమద్ది, పెద్దాపూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయన రైతులను కలిసి కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, గడ్డం రాజరెడ్డి, మారు జనార్దన్‌రెడ్డి, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, నోముల నర్సింహారెడ్డి, పిడుగు సందయ్య, బండెల మల్లయ్య, సోమిరెడ్డి బుచ్చిరెడ్డి, కుంట చిన్నారెడ్డి, తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 27: ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ సూచించారు. బీర్‌పూర్‌లోని ఇందిరానగర్ సమీపంలో కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారడంతో శుక్రవారం ఆమె నాయకులతో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచంధర్ రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ జేఏసీ నాయకుల నిరసన

కోరుట్ల, సెప్టెంబర్ 27: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జీవో 25ను రద్దు చేయాలని ఉపాధ్యాయ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం, టీజీయూఎస్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, పీఆర్‌టీయూ, తపస్, యూటీఎఫ్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయాన్ని సందర్శించిన కేంద్ర ఆర్కిటెక్చర్ బృందం సభ్యులు

మల్యాల, సెప్టెంబర్ 27: కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం అమలు చేసేందుకు గానూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కేంద్ర ఆర్కిటెక్చర్ బృందం సభ్యులు సందర్శించారు. ముందుగా బృందం సభ్యులు ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రధాన కార్యాలయంలో ఈవో రామకృష్ణారావు నేతృత్వంలో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కపీంద్రప్రసాద్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మారుతీనగర్, సెప్టెంబర్ 27: దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని చెన్నకేశవాలయంలో శుక్రవారం కుల సంఘాల ఆధ్వర్యంలో శరన్నవరాత్రోత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు అవసరమైన నిధులతో పాటు పలు అంశాలపై చర్చించారు. గతేడాది మున్సిపల్ నుంచి నిధులు మంజూరు చేయలేదని తెలుపగా వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు రూ.20 వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆయా సంఘాల అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం, మహాజన్ నర్సింలు, ఒజ్జెల బుచ్చిరెడ్డి, జక్కం బాబు, మారుతి, సురేందర్, పొట్ట ప్రేమ్‌కుమార్, విజయ్, యూత్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్, శివ, నాగరాజు, స్వామి పాల్గొన్నారు.

బట్ట సంచులనే వాడండి

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులనే వాడాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల దుకాణాదారులకు సూచించారు. పట్టణంలోని జాతీయ రహదారి పక్కనున్న దుకాణాదారులతో పాటు రోడ్డుపై వెళ్తున్న వారిని శుక్రవారం రాత్రి ఆయన ఆప్యాయంగా పలుకరిస్తూ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులున్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27: వర్షకొండ గ్రామంలో శుక్రవారం భగత్ సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా సంఘా సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నెలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి

మారుతీనగర్, సెప్టెంబర్ 27: ప్రతి నెలకోసారి న్యాయవాదులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మెట్‌పల్లి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎన్ అరుణ్‌కుమార్ సూచించారు. మెట్‌పల్లి కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్ దవాఖాన సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపును న్యాయమూర్తి ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధ్యక్షుడు పుప్పాల లింబాద్రిని న్యాయమూర్తి అభినందించారు. న్యాయవాదులు రాంబాబు, వేణుగోపాల్, వెంకటనర్సయ్య, రాజ్‌మహ్మద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేశ్, భూమేశ్వర్, వెంకటస్వామి, జగన్, వినయ్, స్రవంతి, వైద్యులు అబ్దుల్, రహమాన్, గణేశ్ పాల్గొన్నారు.

పొలస్త్రీశ్వరస్వామి ఆలయం సందర్శన

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 27: పొలాసలోని పొలస్త్రీశ్వరస్వామి ఆలయాన్ని యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ఎస్.కె.ఎన్.ఆర్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా యువ టూరిజం క్లబ్ సభ్యులు ఆలయ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, యువ టూరిజం క్లబ్ సమన్వయకర్త సాయి మధుకర్, అధ్యాపకులు సుప్రియ, రజిత, స్వప్న, రామచందర్, ప్రతిభ, కవిత, సురేందర్, శ్రీనివాస్, యువ టూరిజం క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

మల్యాల, సెప్టెంబర్ 27: తక్కళ్లపల్లికి చెందిన కడారి నీలమ్మ (70) వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నీలమ్మ కడుపు నొప్పితో బాధపడుతుండగా, దవాఖానల్లో చికిత్స పొందినా నయం కాలేదు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై శుక్రవారం సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. నీలమ్మ కుమారుడు దిలీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ పేర్కొన్నారు.

ఆదర్శం 'మాస్టార్'

రాయికల్, సెప్టెంబర్ 27: మండలంలోని ధర్మాజిపేట ప్రాథమిక పాఠశాలకు సుమారు మూడు కిలో మీటర్ల దూరంలోని తండా నుంచి విద్యార్థులు రోజూ కాలినడకన వస్తూ ఇబ్బందులు పడుతున్నారు. దీంతో విద్యార్థులు తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్నారు. కాగా, ప్రధానోపాధ్యాయుడు బాసమల్ల జనార్దన్ రావు తన ద్విచక్ర వాహనంపై విద్యార్థులను పాఠశాలకు తీసుకువస్తున్నారు.

క్రీడాకారులకు అభినందన

మేడిపల్లి, సెప్టెంబర్ 27: జిల్లా స్థాయి వాలీబాల్, ఖోఖో పోటీల్లో మేడిపల్లి క్రీడాకారులు ప్రతిభ చూపారు. క్రీడాకారులను శుక్రవారం ఎంఈవో గంగుల నరేశం, పీడీ నిరంజన్, పీఈటీలు పుష్పలత, దిలీప్, శ్యామ్, దయాకర్, కిశోర్, పెసరి తిరుమలేశ్, లక్ష్మణ్ అభినందించారు.

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 27: జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో వెల్లుల్ల జడ్పీహెచ్‌ఎస్ బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచినట్లు పీఈటీ కొమురయ్య తెలిపారు. క్రీడాకారులను పీఈటీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అశోక్, మండల కార్యదర్శి చక్రధర్, జ్ఞానేశ్వర్, రాజేశ్, మాధవీలత, కార్తీక్, నితీశ్ అభినందించారు.

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 27: జిల్లా స్థాయి అండర్14 బాలికలకు శుక్రవారం వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వాలీబాల్ పోటీల్లో మేడిపల్లి జట్టు (ప్రథమ), జగిత్యాల జట్టు (ద్వితీయ), కబడ్డీలో మెట్‌పల్లి జట్టు (ప్రథమ), గొల్లపల్లి (ద్వితీయ), ఖోఖోలో మేడిపల్లి (ప్రథమ), కథలాపూర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలను అధికారులు అభినందించారు. క్రీడా పోటీల్లో రూరల్ ఎంఈవో గాయత్రి, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మీరాయ్ నాయక్, పేట అధ్యక్ష, కార్యదర్శులు విశ్వప్రసాద్, అశోక్, పీడీలు కృష్ణప్రసాద్, అజయ్, కోటేశ్వర్, భాస్కర్, వేణు, దయాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానల్లో తనిఖీలు

కోరుట్ల, సెప్టెంబర్ 27: పట్టణంలోని పలు ప్రైవేట్ దవాఖానల్లో శుక్రవారం మండల వైద్యాధికారి అంజిరెడ్డి తనిఖీలు చేపట్టారు. దవాఖానలో ఫీజుల వివరాలకు సంబంధించిన పట్టిక, బయో వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానం, రికార్డులను పరిశీలించారు. హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ్, అచ్యుతరావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన జీవనశైలితో వ్యాధులు దూరం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 27: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యస్ఫూర్తి సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ వినీల మాట్లాడుతూ, సహజ జీవనశైలి ద్వారానే ఆరోగ్యం నిలకడగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ, జీవశాస్త్ర విభాగాధిపతి నీరజ, శ్రీలత, జమున, సుజాత, సునీత పాల్గొన్నారు.